Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com సోమవారం 07 ఏప్రిల్ 2025 సంపుటి :2 సంచిక: 193 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

### ప్రధాని పంబన్ కార్యక్రమానికి సీఎం స్టాలిన్

# గైర్హాజరు..

## డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని డిమాండ్

**చెన్నై: తెలంగాణ వీణ**

తమిళనాడులోని రామేశ్వరంలో కొత్తగా నిర్మించిన పంబన్ రైల్వే బ్రిడ్జిని ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పాల్గొన్న ఈ కార్యక్రమానికి సీఎం ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. (%ఘ్ఖుశ్రీఱఅ ఒఎఱజూం ాఐ%'%ం ాఖుఎెఖుఅ వజవత్%) అయితే న్యాయమైన డీలిమిటేషన్‌పై ప్రధాని హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం ఒక కార్యక్రమంలో సీఎం స్టాలిన్ మాట్లాడారు. ప్రతిపాదిత డీలిమిటేషన్ కసరత్తుపై తమిళనాడు ప్రజలు భయాందోళనలు చెందుతున్నారని తెలిపారు.కాగా, తమిళనాడు ప్రజల భయాలను పోగొట్టేందుకు ప్రధాని మోదీ హామీ ఇవ్వాలని ఎంకే స్టాలిన్ డిమాండ్ చేశారు. 'తమిళ గడ్డపై నిలబడి, ప్రధాని స్పష్టమైన హామీ ఇవ్వాలి. తమిళనాడుతో సహా జనాభా పెరుగుదలను విజయవంతంగా నియంత్రించిన ఇతర రాష్ట్రాలకు రాబోయే డీలిమిటేషన్ కసరత్తులో ఎలాంటి జరిమానా విధించకూడదు. పార్లమెంటు సీట్లలో రాష్ట్రాల వాటా చెక్కుచెదరకుండా చూడాలి. న్యాయమైన డీలిమిటేషన్ విధానంపై పార్లమెంట్‌లో తీర్మానం చేయాలి' అని అన్నారు. ప్రధాని మోదీ దీని గురించి బహిరంగంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



### ఆ గ్రామస్తుడి ఇంట

# సహపంక్తి భోజనం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన**

**సారపాకలో ఓ సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రి**

**పేదవాడి కళ్లల్లో ఆనందం చూశానంటూ ట్వీట్**

**సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో ఉన్న సారపాకలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆయన సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందిన ఒక వ్యక్తి ఇంటికి విచ్చేశారు. సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ అనుభవంపై సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. పేదవాడి ఇంట కంచంలో సన్నబియ్యం... కళ్లల్లో ఆనందం... స్వయంగా రుచిచూశానని భావోద్వేగభరితంగా వివరించారు. సారపాకలో... స్వయంగా లబ్దిదారుల ఇంట సహపంక్తి భోజనం చేసి పథకం అమలును స్వయంగా పరిశీలించానని వెల్లడించారు. అంతకు ముందు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ ఆయన స్వామీవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

### మా పోరాటం ఇంకా

# ముగియలేదు

## కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్ :తెలంగాణ వీణ**

భవిష్యత్ తరాల కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేసిన అద్భుతమైన పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తూ, బెదిరింపులకు దిగుతున్న సందర్భంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు 400 ఎకరాల కంచె గచ్చిబౌలి అడవిని కాపాడేందుకు నిస్వార్థంగా, ఉదాత్తమైన లక్ష్యాలతో చేపట్టిన ఆందోళన అద్భుతమని, పర్యావరణం కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వం విద్యార్థుల పోరాటాన్ని తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తున్నా, నిస్వార్థమైన విద్యార్థి-ప్రజా పోరాటాలు ఎప్పటికైనా విజయం సాధిస్తాయని తన లేఖలో పేర్కొన్నారు.



# రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్

## కాంగ్రెస్ పాలనంతా అవినీతిమయం..



**బడంగ్ పేట్, ఏప్రిల్ 6:తెలంగాణ వీణ**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి ఆరోపించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్‌గూడలో బీజేపీ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి కిషన్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు తుళ్ళ వీరేందర్ గౌడ్, అందెల శ్రీరాములు యాదవ్ తదితరులు హాజరయ్యారు. బీజేపీ జెండాను కేంద్ర మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అవినీతి అక్రమాలు పెరిగిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దరిద్రమైన పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పాలన ఎలా ఉందో బిల్డర్లను అడిగితే తెలుస్తుందన్నారు.

# నెమళ్ల అరుపులు, పోలీసుల లాఠీచార్జీలు, జింకల చావులు, బుల్డోజర్లు కుడా ఏఐ సృష్టేనా ? - ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట :తెలంగాణ వీణ**

కంచె గచ్చిబౌలి భూముల వాస్తవాలను ఏఐకు ముడిపెట్టడం హాస్యాస్పదమని.. నెమళ్ల అరుపులు, పోలీసుల లాఠీచార్జీలు, జింకల చావులు, బుల్డోజర్లు కుడా ఏఐ సృష్టేనా అని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన రివ్యూలో ఆయన మాట్లాడినట్లు ప్రకటనలో వచ్చిన విషయాలపై జగదీష్ రెడ్డి స్పందించారు.ఈ సందర్భంగా ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రేవంత్ తీరు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేలా వుందని.. అసలు అది సీఎం స్థాయిలో జరగాల్సిన రివ్యూలా లేదని ఏద్దేవా చేశారు. సీఎం తీరుకు సామాన్య ప్రజలు సైతం నవ్వుకుంటున్నరన్నారు. అధికారులు, అనుచరులు ఇస్తున్న సలహాలపై పునరాలోచన చేసి మాట్లాడితే మంచిదిని హితువు పలికారు.




## తెలంగాణ ప్రజలకు కేసీఆర్ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

**హైదరాబాద్ :తెలంగాణ వీణ**



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు, సీతాదేవి సమాజానికి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రజలకు శ్రీరాముడి ఆశీస్సులు ఉండాలని, శాంతి, సంతోషాలు, సామరస్యాలు, సౌభాగ్యాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు.





### ముందున్నది మాంద్యం

# ముప్పు

**లక్షలాది ఐటీ, టెక్ ఉద్యోగాలు ఊడే ప్రమాదం అమెరికా సహా ప్రపంచమంతటావచ్చేందుకు 60% అవకాశం ఉన్నదని జేపీ మోర్గాన్ అంచనా పలు ఇతర ప్రముఖ ఆర్థిక వ్యవహారాల సంస్థలదీ అదే మాట**

**న్యూయార్క్, ఏప్రిల్ 5:తెలంగాణ వీణ**

ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలు వాణిజ్య యుద్ధానికి దారి తీస్తుందన్న భయం ఇప్పుడు అమెరికా సహా ప్రపంచమంతటా నెలకొంది. ముఖ్యంగా ట్రంప్ టారిఫ్‌లకు ప్రతీకారంగా చైనా ప్రతీకార సుంకాలు విధిస్తామని ప్రకటించడం, మరికొన్ని దేశాలు సైతం అదే తరహా వైఖరిని వ్యక్తం చేస్తున్న క్రమంలో అమెరికా సహా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం వచ్చే అవకాశం 60 శాతం ఉందని ప్రపంచ ప్రసిద్ధ అమెరికన్ ఆర్థిక సేవల సంస్థ జేపీ మోర్గాన్ హెచ్చరించింది. ఇదే కనుక జరిగితే అమెరికాలో లక్షలాది మంది ఉద్యోగాలు పోయే అవకాశం ఉంది. దీని ప్రభావం ప్రపంచమంతటా తీవ్రంగా పడుతుంది.ట్రంప్ నిర్ణయంతో ఇప్పటికే కొన్ని దేశాలు కుదేలయ్యే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ట్రంప్ సుంకాల విధింపు తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది చివరి నాటికి ఆర్థిక మాంద్యంలోకి ప్రవేశించే అవకాశం 60 శాతానికి చేరుకుందని, అంతకు ముందు ఇది 40 శాతమే ఉందని జేపీ మోర్గాన్ విశ్లేషించింది. విధ్వంసకర అమెరికా విధానాలు ఈ ఏడాదంతా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రమాదంలో పెట్టే అవకాశాలు ఉన్నట్టు గుర్తించామని పేర్కొంది.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**తెలంగాణ వీణ/తార్నాక:**



మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శాంతినగర్ చౌరస్తాలో తార్నాక మాదిగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్ ప్రొ. ఇటికాల పురుషోత్తం, మాజీ ఎమ్మెల్సీ రామ చంద్రరావు, దరువు ఎల్లన్న, ఎమ్మార్పిఎస్ అశోక్ తదితరులు హాజరై జగ్జీవన్రామ్ చిత్రపటం వద్ద పూల మాలతో నివాళ్లు అర్పిం చారు. సమతావాది జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి సమాజం కొనసాగించాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కుమార్ షాను, గీతాదయాకర్, ప్రభాకర్, వీరబాబు, అనసూయమ్మ, మణెమ్మ, యాదగిరి, మహేశ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులున్నారు.



# కొత్తపల్లి శ్రీ రామాలయంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

**కరీంనగర్ తెలంగాణ వీణ**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక కొత్తపల్లి (హవేలీ) లోని రామాలయంలో నిర్వహింపబడే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి విచ్చేస్తున్న భక్తుల సౌకర్యార్థమై గౌరవనీయులు "అల్ఫోర్స్" డా.వి. నరేందర్ రెడ్డి విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా భవానికి మారుపేరైన శ్రీ సీతారామచంద్రస్వామిని ప్రతి ఒక్కరు స్మరించుకుని స్వామివారి యొక్క అడుగుజాడల్లో నడిచి ధర్మ పరిపాలనకు చేయూతనిచ్చి ప్రజల శ్రేయస్సు కొరకు అనునిత్యం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ గోపాల్ రెడ్డి చింతల శ్రీనివాసరెడ్డి సంధి తిరుపతిరెడ్డి సుంకే సత్యం ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు కోరారు.



# నగరంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**కరీంనగర్ తెలంగాణ వీణ**

శ్రీరామ నవమి సందర్భంగా కరీంనగర్ ఆదర్శనగర్ లోని శ్రీ రాజా రాజేశ్వర్ స్వామి దేవాలయం (శివాలయం), శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు జరిగాయి వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ మాజీ కార్పొరేటర్ ఇటీనుండి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకకు శ్రీరాముని ఎదురుకొలు కార్యక్రమం కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన నారు దేవాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో లిశ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం ప్రత్యేక పూజలు మరియు అభిషేక కార్యక్రమాలు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు

ఇటీ కార్యక్రమం గుడి అధ్యక్షులు, కార్యదర్శిలు మెతుకు కనకయ్య, భూంరెడ్డి,జి లక్ష్మినారాయణ, తోట సత్యం, ఈ శ్రీనివాస్, వంశీ, గోపి,రామూర్తి, శేఖర్, జి మనోహర్, %జ% శ్రీధర్ ఈ కోటి, ఈ రమేష్, మాలరెడ్డి, జయలక్ష్మి, సుజాత, సుగుణ అమ్మ , ఆనంద,శ్రీవేణి, అనసూరయ, సరిత, రాధిక, స్వప్న, %ఎ% సుజాత, వినోదం అధికసంఖ్యలో బాకూతులు పాల్గొన్నారు



# రెండు భద్రాద్రి గా పేరుగాంచిన సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం

## -పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు -కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి





**నాగర్ కర్నూల్ బ్యూరో తెలంగాణ వీణ ప్రతినిధి ఏప్రిల్ 6**

రాష్ట్రంలో రెండో అపర భద్రాద్రిగా పేరుగాంచిన నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవంలో పర్యాటక, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రి జూపల్లి కృష్ణారావు. స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. రామాయణం మనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిస్తుందని, ముఖ్యంగా కుటుంబ బాంధవ్యాల గురించి వర్ణిస్తుందని అన్నారు. మంచికి, చెడుకు మధ్య తారతమ్యాన్ని.చెడు చేసిన వాళ్లను క్షమించగలిగే గుణాన్ని మనకు నేర్పిస్తుందిని పేర్కొన్నారు.ప్రస్తుతం సమాజంలో ఎన్నో ఆఘాయిత్యాలను చూస్తున్నామని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడానికి ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, భార్యాభర్తల మధ్య సంబంధాలు సరిగ్గా లేక పోవడం, ఇంట్లో మంచి మాటలు చెప్పే పెద్దలు లేకపోవడం, భార్యాభర్తల మధ్య అర్థం చేసుకునే స్వభావం లేకపోవడం ప్రధాన కారణాలని వివరించారు. సీతారాముల బాంధవ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందిని చెప్పుకొచ్చారు. తండ్రి మాట జవదాటని శ్రీరాముడు, అంతే కాకుండా తమ జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఒకరిని ఒకరు విడవలేని సీతారామచంద్రులు అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి, తదితరులు పాల్గొన్నారు.

# పోల్కంపల్లిలో సన్న బియ్యం పంపీణీ చేసిన బీజేపీ పరిగి మండల ప్రధాన కార్యదర్శి భీమయ్య ముదిరాజ్

**పరిగి (తెలంగాణ వీణ, ప్రతినిధి) ఏప్రిల్ 06**



పరిగి మండలం పోల్కంపల్లి గ్రామంలో ఆదివారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బీజేపీ పరిగి మండల ప్రధాన కార్యదర్శి భీమయ్య ముదిరాజ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేదల అభివృద్ధికి కృషీ చేస్తుందన్నారు. పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత మోడీ సర్కార్ కి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, భూత్ అధ్యక్షులు మల్లేశం, నాయకులు హరీశ్వర్ రెడ్డి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీతా రాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి (తెలంగాణ వీణ, ప్రతినిధి) ఏప్రిల్ 06**

పరిగి పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ టెంపుల్ , బహార్ పెట్ లో, సయ్యద్ మల్కాపూర్, పెద్ద మదారం తదితర గ్రామాలలో జరిగిన శ్రీ సీతా రాములు కల్యాణ వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంటా పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ సురేందర్ కుమార్ , పరిగి మండల అద్యక్షులు ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి గారు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు , గ్రామాల మాజీ సర్పంచులు , గ్రామ సీనియర్ నాయకులు , యువ నాయకులు , తదితరులు ఉన్నారు.



# మల్లెమోనిగూడలో ఘనంగా సీతారాముల కళ్యాణం..

## పాల్గొన్న బీజేపీ వికారాబాద్ జిల్లా కౌన్సిల్ మెంబర్ న్యాయవాది కుందేళ్ల శ్రీశైలం-స్నేహ దంపతులు

**పరిగి (తెలంగాణ వీణ, ప్రతినిధి) ఏప్రిల్ 06**

శ్రీరామనవమి సందర్భంగా పరిగి మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డ్ మల్లెమోని గూడ గ్రామంలో మొదటిసారిగా సీతారాముల కల్యాణోత్సవం బీజేపీ వికారాబాద్ జిల్లా కౌన్సిల్ మెంబర్ న్యాయవాది కుందేళ్ల శ్రీశైలం- స్నేహ దంపతుల చేతులమీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూజారిగా నటరాజ్ పంతులు హాజరై శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుందేలు వెంకటయ్య, తుమ్మల నారాయణ, తుమ్మల బందయ్య, అల్లాడి బందెయ్య, గోనెల పాండురంగం, కుందేలు నరేందర్, తుమ్మల శ్రీశైలం, తుమ్మల పాండు, ఎనికె పల్లి తిరుమలయ్య, లింగం యాదయ్య, నందు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# పరిగిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..పాల్గొన్న

## పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి

**పరిగి (తెలంగాణ వీణ, ప్రతినిధి) ఏప్రిల్ 06**

పరిగి పట్టణ కేంద్రంలోని మారుతి కిరణ్ బూనేటి నివాసంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా బిజెపి జెండాను బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల అధ్యక్షులు డి ఆంజనేయులు , జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు, మంచనపల్లి నరసింహుల, బిజెపి యువ నాయకులు జైశ్రీరామ్, అజయ్ గుప్తా, కేశవులు, శివ కుమార్ , సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# సుదీర్ఘ కాలంగా తెలంగాణ, ఏపీ మధ్య నీటి వాటాలపై వివాదం


మొదటి పేజీ తరువాయి

కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో నెలకొన్న వివాదంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఏపీ తన వాటాకు మించి నీటిని వాడుకుంటుందనే ఆరోపణల నేపథ్యంలో, కృష్ణా ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చర్చలు జరిపారు.హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో జరగనున్న విచారణలో తెలంగాణ తన వాదనను బలంగా వినిపించేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా నీటి పంపకాల విషయంలో స్పష్టత రాకపోవడంతో, తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది.కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాపై ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే న్యాయపరంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తన వాదనలతో ఏపీ వాదనలకు దీటుగా బదులిస్తారని తెలంగాణ ధీమాగా ఉంది.

# ఘనంగా సీతారాముల వారి కళ్యాణోత్సవం

**కల్వకుర్తి తెలంగాణ వీణ ప్రతినిధి ఏప్రిల్ 6**

కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామంలో ఎంతో భక్తిశ్రద్ధలతో గ్రామంలోని రామాంజనేయ స్వామి దేవాలయం వద్ద రాములవారి కళ్యాణాన్ని ఎంతో కనుల పండుగగా గ్రామ పెద్దలు నిర్వహించి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కళ్యాణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు ,యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# 273 కిలోల ఎండు గంజాయి పట్టివేత

## ప్రెస్ మీట్ లో వివరాలు వెల్లడించిన డీసీపీ కోటిరెడ్డి





**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 6 :**

ఒరిస్సా నుంచి హర్యానాకు తరలిస్తున్న భారీ మొత్తంలో గంజాయిని ఎస్వోటీ, శామీర్‌పేట పోలీసులు పట్టకున్నారు. దాదాపు 273 కిలోల డ్రై గంజాయితో పాటు ముగ్గురు ముఠా సభ్యులను అందుపులోకి తీసుకున్నారు. ముఠాకు చెందిన మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో డీసీపీ తెలిపిన కథనం ప్రకారం వివరాలు.... పంజాబ్‌కు చెందిన నగరంలోని బోయిన్‌పల్లిలో నివాసం ఉంటు పర్దీప్‌కుమార్ అలియాస్ అజయ్‌శర్మ వృత్తి రిత్యా తన బొలోరో వాహనంతో బోయిన్‌పల్లిలో నివాసం ఉండే హర్యానాకు చెందిన సన్నీ డ్రైవర్‌గా, బోయిన్‌పల్లిలో నివాసం ఉండే హర్యానాకు చెందిన మనీష్‌కుమార్ హెల్పర్‌గా ప్యాకర్స్ అండ్ మూవర్స్‌గా పని చేస్తున్నారు. ప్రవృత్తిగా గంజాయి అమ్మకం, రవాణ వంటి మాదకద్రవ్యాల్లో ముఠా సభ్యులుగా పని చేస్తున్నారు. కాగా పర్దీప్‌కుమార్ హర్యానాకు చెందిన (గతంలో %చీజదీ% కేసులో శిక్ష పడిన వ్యక్తి) సాహిల్‌తో కలిసి ఒరిస్సా నుంచి హర్యానాకు పెద్దమొత్తంలో తరలించేందుకు ఒరిస్సాకు చెందిన సప్లయర్ సుభాష్ బిస్వాస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. మార్చి 31న కొనుగోలు చేసిన గంజాయిని ప్యాకర్స్ అండ్ మూవర్స్‌గా పని చేస్తున్న ముసుగులో ఎండు గంజాయిని తరలించేందుకు పథకం పన్నారు. అనుకున్నది అనుకున్నట్లు ఒరిస్సా నుంచి హర్యానాకు తెలంగాణ మీదుగా ఎండు గంజాయిని తరలిచేందుకు కాలిచేస్తున్న ఇంటి సామాన్లు మార్చుతున్నట్లు కొంత ఇంటి సామాగ్రితో కలిసి డ్రై గంజాయిని బాక్సుల్లో ప్యాక్ చేశారు. టీజీ08టీ2653 నెంబర్ గల బొలోరో వాహనంలో ఒరిస్సా నుండి హర్యానాకు గత ఆరు రోజులుగా రోడ్డు మార్గాన్ని మార్చుతు వెళ్తున్న వీరు పోలీసులకు దొరకకుండా ఉండేందుకు పోలీసుల ట్రాకింగ్‌కి దొరకాకుండా ఉండేందుకు కమ్యూనికేషన్ కోసం జియో డాంగిల్ ద్వారా వాట్సాప్ మాత్రమే ఉపయోగించారు. హైదరాబాద్ మీదుగా వెళ్ళున్న ఈ ముఠాను పక్కా సమాచారంతో బాలానగర్ ఎస్వోటీ, శామీర్‌పేట పోలీసులు ఆదివారం తెల్లవారు జామున శామీర్‌పేట ఓఆర్ఆర్ వద్ద వాహనాన్ని పట్టుకుని తనిఖీ చేశారు. మొత్తం 1 కోటి 1 లక్షల విలువ చేసే దాదాపు 273 కిలోల ఎండు గంజాయి(రూ.95 లక్షల విలువ), బోలోరో వాహనం(రూ.5 లక్షల విలువ), 7 సెల్ ఫోన్లు, ఒక జియో డాంగిల్(రూ.70 వేల విలువ)తో పాటు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అందుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో ఎస్వోటీ శ్రీనివాస్, సైబరాబాద్ ఎస్వోటీ అడిషనల్ డీసీపీ పి. విశ్వ ప్రసాద్, ఏసీపీ రాములు, సీఐలు ఎస్. శ్రీనాథ్, శివకుమార్, డీఐ గంగాధర్, ఎస్ఐలు ధశరత్, హారిక, పరశు రామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ వీణ/నాచారం:**



భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం డివిజన్ పండిట్ దీన్ దయాళ్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ పతకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, రాజిరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,అన్వార్ భాయ్,గంధమల్ల గోపి,వేణుగోపాల్ రెడ్డి, మోర నర్సింహా రెడ్డి, క్రాంతి కుమార్, సురేష్, కృష్ణ, అల్లాం భాయ్ మంజులవాణి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 6 :**

భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అనుక్షణం కృషి చేస్తుందని ఉమ్మడి మండల మాజీ వైస్ ఎంపీపీ బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వంగరి హృదయ కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం అలియాబాద్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అల్లం శ్రీనివాస్, కిషన్ మోర్చా జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు మల్యాల మహేష్, బిజెపి చేనేత సెల్ కో కన్వీనర్ నారా నిరంజన్, బాబు, ఓ బి సి మోర్చా మండలం మాజీ అధ్యక్షులు కొంగ బాలకృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు తుమ్మ వివేకానంద, గౌరారం రమేష్, గట్టు హరిశంకర్, ఇప్ప బ్రహ్మానందరెడ్డి, ఎలా రమేష్, కందుల శ్రీనివాస్, చిర్ల సంజీవ, ఎనమైన కృష్ణ, సిహెచ్ వెంకటేష్, బాయ్ కాడి శివ, వల్లపు రాంబాబు, పెద్దబాల శ్రీకాంత్, యాట కేశవ్, బూత్ అధ్యక్షులు చిటికుల సత్యం, మంచినీళ్ల రాకేష్, ఏనమైన సంతోష్ కుమార్, మేడ బోయిన యాదగిరి, మంత్రి సునీల్ ఎలా బాబు రాజ్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# తార్నాక గోకుల్ నగర్ లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం.

## పాల్గొన్న మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి దంపతులు..





**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక గోకుల్ నగర్ లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలను నిర్వహించారు. శ్రీ రామ నవమి పురస్కరించుకొని మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి దంపతులు కొట్టం భూపాల్ రెడ్డి దంపతులు సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. దీని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మహా ప్రసాదం( అన్నదాన) కార్యక్రమంలో తార్నాక వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కమిటీ సభ్యులు గోకుల్ నగర్ సొసైటీ రాజేంద్ర మంత్రం శ్రీధర్ రెడ్డి ధర్మ వేదం లక్ష్మీ నారాయణ శివ రెడ్డి వాసు శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవం

**తెలంగాణ వీణ/ చేగుంట**

చేగుంట మండల కేంద్రంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం వేద పండితులు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అయిత చంద్రమౌళి అయిత పరంజ్యోతి కుటుంబ సభ్యులు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా సీతారాముల వారి కళ్యాణం తో పాటు ఓడిబియ్యం హెూమము నిర్వహించి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు, తుమ్మ లక్ష్మణ్, ముత్యాలు,నరేష్, పూర్ణచందర్, మహేష్,కట్ట సీను,వంజరి శీను, దివాకర్ సుధాకర్, మ్యాకల రవి, మేకల శ్రీను, రాజు, మహేష్ సురేష్ స్టాలిన్ నర్సింలు, వడ్ల నవీన్, వెంకటి, సోమ వె%శీ%కటి, సోమ సత్యనారాయణ, నర్సింలు, నల్ల పోచయ్య, నరసింహులు, రాములు, ప్రవీణ్, నంగునూరు శీను,తదితరులు పాల్గొన్నారు



# కన్నుల పండువగా సీతారాముల కళ్యాణోత్సవాలు





**తెలంగాణ వీణ/తార్నాక:**

శ్రీరామ నవమి వేడుకలను తార్నాక డివిజన్ ప్రజలందరూ ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తార్నాక, లాలాపేట, శాంతినగర్లోని సీతారాముల దేవాలయంలో సీతారాముల కళ్యాణోత్స వాలు కన్నుల పండువగా జరిగాయి. అనంతరం మహా ప్రసాదాల (అన్నదానం) కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

ఈ వేడుకల్లో భాగంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్రెడ్డి లాలాపేట లోని సీతారామాంజనేయ భజన సమాజం లో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్స వంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామ చందర్రావు శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నారు. సీతారాములను దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో సీతా రామాంజనేయ భజన సమాజం అధ్యక్షులు పోచయ్యయాదవ్, ప్రకాష్, ప్రమోద్, సాయినాధ్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# భక్తి శ్రద్ధలతో సీతారాముల కళ్యాణం







**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 6 :**

ఉమ్మడి శామీర్ పేట్ మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు అంబరానంటాయి. శ్రీరామనవమి నాడు ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో సీతారాముల కళ్యాణాన్ని భక్తులు ఘనంగా జరుపుకుంటారు. ఆ శ్రీరాముడి ఆశీస్సులు పొందడానికి భక్తులు వారి వారి ఆచారం పద్ధతిలో ప్రత్యేకంగా పూజించుకుంటారు. గ్రామాల్లోని పలు వీధుల్లో ఊరేగింపులు, బ్రహ్మోత్సవాలు చేస్తారు. ఆదివారం ఉమ్మడి శామీర్ పేట్ మండలం లోని తూంకుంట మున్సిపాలిటీ తో పాటు శామీర్ మండలం, ముడుచింతలపల్లి మండలంలోని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శామీర్ పేట్ మండల కేంద్రంలోని వీర భద్ర స్వామి ఆలయం, శ్రీ భావాన్ని రామలింగేశ్వర స్వామి ఆలయం, సీతారామ ఆలయం తో పాటు, అలియాబాద్ గ్రామంలోని రామచంద్రస్వామి దేవాలయం, దేవరయాంజాల్ లోని శ్రీ సీత రామ స్వామి దేవాలయం, లక్ష్మాపూర్ లోని శ్రీ రామభద్ర క్షేత్రం, ఉద్దెమర్రి శ్రీ అక్కన్న మాదన్న విష్ణు శివాలయం, తూంకుంట లోని శివాలయం, పోతాయిపల్లి లోని శ్రీ రామ భద్ర క్షేత్రం, మూడుచింతలపల్లి లోని హరిహర దేవాలయం, కేశవరం లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, ఉమా మహేశ్వర స్వామి దేవాలయం లో సీత రాముల కళ్యాణ మహోత్సవం జరిగింది. తూంకుంట శివాలయంలో నిర్వహించిన శ్రీరాముల కళ్యాణం లో మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శామీర్ పేట్ మండల కేంద్రంలోని శ్రీ వీర భద్ర స్వామి ఆలయం లో నిర్వహించిన శ్రీరాముల కళ్యాణం మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చామకూర మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. లక్ష్మాపూర్ గ్రామంలోని శ్రీ రామభద్ర క్షేత్రంలో నిర్వహించిన కళ్యాణం లో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆలయాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణోత్సవాలు

**తెలంగాణ వీణ/తార్నాక:**

శ్రీరామ నవమి వేడుకలను తార్నాక డివిజన్ ప్రజలందరూ ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపు కున్నారు. లాలాపేట, శాంతి నగర్లోని సీతారాముల దేవాల యంలో సీతారాముల కళ్యా ణోత్సవాలు కన్నుల పండు వగా జరిగాయి. అనంతరం మహా ప్రసాదాల (అన్నదానం) కార్య క్రమాలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో విజయ, శైలజ, మహా లక్ష్మీ, పద్మ, తదితరులు పాల్గొ న్నారు.







## తార్నాక శ్రీ సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

తార్నాక లోని శ్రీ సాయిబాబా టెంపుల్ ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని పలు దేవాలయలలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయాలను శోభాయ సుందరంగా అలంకరించారు.ఉదయం నుండే భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాలకు చేరుకొని,ఆనందోత్సాహాలతో కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. సాయిబాబా ఆలయ నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వందలాదిమందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆకుల నాగభూషణం, పి.బాలరాజ్, ఎస్. ఇంద్రసేనారెడ్డి,ఆకుల శ్రీనివాస్, టి.వెంకట్, ప్రభాకర్ రెడ్డి, జయప్రకాష్, డాక్టర్ విట్టల్, సత్యనారాయణ తో పాటు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## శాంతి గార్డెన్స్ లో ఘనంగా సీతారాముల కళ్యాణం

**తెలంగాణ వీణ/నాచారం:**

శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం నాచారం శాంతి గార్డెన్స్ ఈ- బ్లాక్ లో అంగరంగ వైభవంగా నిర్వ హించారు. వేకువజాము నుండి సీతారాముల కళ్యాణ మహోత్స వం సందడి మొదలైంది. సీతారాముల విగ్రహాలను ఊరేగించారు. అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి.. కళ్యాణ వేడుకను నిర్వహించారు. ఈ కమనీయమైన వేడుకను చూసి భక్తు లు తరించిపోయారు. పలు జంటలు కళ్యాణం లో కూర్చున్నాయి. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.





## సిరిపురి కాలనీలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**తెలంగాణ వీణ హైదరాబాద్..**


తార్నాక డివిజన్ పరిధిలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లాలాపేట్ సిరిపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణం కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి సిరిపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. భారీ ఊరేగింపు మధ్య స్వామి వారిని కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. వేదపండితులు భక్తులను స్వామివారి శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిరిపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి, లీగల్ అడ్వైజర్ నాగిరెడ్డి, వీరభద్ర రావు, సాంబమూర్తి తో పాటు వందలాది మంది భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.



## శాంతినగర్ లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

. సికింద్రాబాద్ శాంతినగర్ లోని ప్రముఖ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో హాజరై అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ, కార్యక్రమంలో దేవస్థాన పాలకవర్గం గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్తా, చైర్మన్ జాలిగామ పంచముఖి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రామారావు కోశాధికారి ఇంగువ వెంకటేశం ఉపాధ్యక్షులు మేడి అర్జున్ రావు సహాయ కార్యదర్శులు సార మహేందర్, ఉత్పల నర్సింగ్ రావు తో పాటుపలురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం తో పాటు కళ్యాణ మండపాన్ని రకరకాల పూలు, పండ్లతో ఎంతో అందంగా అలంకరించారు.





## అంగరంగ వైబవంగా రాములవారి పెళ్లి...

**తెలంగాణ వీణ 7 / బోడుప్పల్**

నగరంలో రాములవారి పెళ్లి అత్యంత వైభవంగా ఆదివారం జరిగింది. డప్పు వాయిద్యాలతో , బ్యాండ్ మెలలతో కనువిందుగా జరిగింది. మహిళలు హారతి పల్లెలతో రాములవారినీ సీతమ్మని ఎదురు కోలు పలికారు. శ్రీరాముని సీతమ్మని ఆశీస్సులు కావాలని మహిళలు తలంబ్రాలతో లైన్ లొ గంటలకొలది నిల్చున్నారు. ఉదయం నుంచే సీత రాముల విగ్రహాలను అలంకరించి ఊరేగించారు. కల్యాణ మండపాలను అందంగా ముస్తాబు చేసి కనులవిందుగా కమణీయంగా ఏర్పాటు చేసారు. భక్తులు తన్మాయాత్వ%శీ% పొందారు. పలు జంటలు కళ్యాణం లొ పాల్గొన్నారు. నిర్వాహకులు ఎక్కడ ఇబ్బంది కలగకుండా భక్తులకు ఏర్పాట్లు చేసారు. పెళ్లి తరువాత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.





తెలంగాణ వీణ
నిజం నిర్భయంగా...
జనరల్
NEWS
సోమవారం 07 ఏప్రిల్ 2025

# రాంరెడ్డిపల్లిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## కళ్యాణ మహోత్సవంలో తెల్కపల్లి ఎస్ ఐ నరేశ్ దంపతులు

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

తెల్కపల్లి మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ రామాంజనేయ దేవాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీతారాముల వారి కళ్యాణం మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో తెల్కపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరేశ్ దంపతులు మరియు మామిడాల భగవాన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెల్కపల్లి ఎస్సై నరేష్, శ్రీ రామాంజనేయ దేవాలయ కమిటీ అధ్యక్షులు మామిడాల భగవాన్ రెడ్డి, కోశాధికారి వేముల కృష్ణయ్య కార్యవర్గ సభ్యులు ఆవుల చిన్న అంజయ్య, గన్నోజు ప్రవీణ్ కుమార్, వేముల కురుమయ్య, కడుకుంట్ల రాజవర్ధన్ రెడ్డి, చీర్ల చిన్నరాయుడు, గోరంట్ల వెంకటేష్, కర్నాటి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు కర్నాటి యాదవ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అచ్యుతారెడ్డి, బాలస్వామి, నిరంజన్, కృష్ణయ్య యువకులు మహేష్, శివసాయి, ఆనంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# దారారం ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర పూజలు చేస్తున్న భక్తులు

**లింగాల , ఏప్రిల్ 6 ,తెలంగాణ వీణ**

లింగాల మండల పరిధిలోని ధారారం గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగార్ధుల బక్కయ్య, లావుడ్యా శ్రీనివాసులు, మంగ్య నాయక్, ఎదుల శ్రీశైలం గౌడ్, నుకల శంకర్ బాబు, నాగరాజు, శ్రీశైలం, స్వాతి రెడ్డి, వినోద రెడ్డి, విమల, కృష్ణవేణి, బక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యం లో అంగ రంగ వైభవం గా సీతారాముల కళ్యాణం.

## కళ్యాణానికి హాజరైన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

## పట్టణ అధ్యక్షులు బిజ్జల అనిల్ కుమార్ ఆధ్వర్యం లో

**తొర్రూరు ఏప్రిల్ 06 (తెలంగాణ వీణ)**

తొర్రూర్ మురళీకృష్ణ మందిరంలో అంగరంగ వైభ వంగా శ్రీరాములవారి కల్యాణం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగినది. ఇట్టి కల్యాణానికి ముఖ్యఅతిథిగా హనుమాన్ల ఝాన్సీ రాజేందర్రెడ్డి హాజరైనారు. స్వామివారికి అయ్యవార్లు కళ్యాణం జరిపించి అత్యవ తలంబ్రాలు పోసినారు. భక్తుల కరతాల ధ్వనుఆనందోత్సవాల మధ్య స్వామివారి కళ్యాణం జరిపించినారు. స్వామివారి కల్యాణ అనంతరం భక్తులకు స్వామివారి తలంబ్రాలు తీర్థ ప్రసాదాలు అందజేసినారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులతో పాటు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బిజ్జల .అనిల్ కుమార్ ఆధ్వర్యం లో సంగం ప్రముఖులు రాష్ట్ర ఉపాధ్యక్షులు పొద్దుటూరి గౌరీ శంకర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బి. అనిల్ కుమార్ అండ్ బ్రదర్స్, మండల సంగం అధ్యక్షులు మచ్చ సోమయ్య, వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల. నవీన్ కుమార్,సామా .రామ్మూర్తి, మురళి కృష్ణ మందిర సుందర్ సత్సంగ్ రమేష్ జమున మరియు ఆర్యవైశ్య ప్రముఖులు పట్టణ ప్రముఖులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తరించి భక్తి పారవశంతో ఆనంద డోలికలలో మునిగితేలారు.



# అంగ రంగ వైభవం గా సీతారాముల కళ్యాణం

**మల్కాజిగిరి తెలంగాణ వీణ ఏప్రిల్ 06:**

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంత పూరి కాలని లో శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి,సోమయాజులు, వెంకటేష్, గోపీ,నరేష్,లక్ష్మణ్,రాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇత్తడి విగ్రహాలు బహుకరణ...

## - డాక్టర్ ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి

**మాడుగుల పల్లి ఏప్రిల్ 06 తెలంగాణ వీణ**

మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి యేటా అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకలలో పూజలు నిర్వహించే సీత రామ లక్ష్మణ ఆంజనేయ స్వామి మట్టి విగ్రహాలు పగులుతుండడంతో శాశ్వతంగా ఉండే విధంగా ఇత్తడి విగ్రహాలను మాజీ సర్పంచ్ ఏరెడ్ల పెద్ద రామచంద్రారెడ్డి రాములమ్మల జ్ఞాపకార్థం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమారుడు డాక్టర్ ఎర్రడ్ల శ్రీనివాస్ రెడ్డి కోటమ్మ లు43 వేల రూపాయల వ్యయంతో 22 కిలోల ఇత్తడి విగ్రహాలను కనకదుర్గమ్మ ఆలయంలో దుర్గామాతకు నక్షత్ర హారంతో పాటు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో 2:30 కి అలా ఇత్తడి కుందులు గంటా హారతి గిన్నెలతో పాటు ఇతర పూజ సమాగ్రిని ఆలయ పూజారి వేణుగోపాలచార్యులకు ఇత్తడి విగ్రహాలను అందజేశారు అనంతరం శ్రీనివాస్ రెడ్డి కోటమ్మలను అభినందించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మంగ యాదయ్య కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గడ్డం పురుషోత్త రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్ పులెంల నరసింహ తదితరులు పాల్గొన్నారు



# నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.

## - జన్నారం ఎస్సై గుండేటిరాజ వర్ధన్.

**జన్నారం 6 ఏప్రిల్ (తెలంగాణ వీణ)**

జన్నారం మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనిలో ఆదివారం రోజున ఎస్సై రాజ వర్ధన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రాజ వర్ధన్ మాట్లాడుతూ యువతతో చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు గంజాయి నిర్మూలనపై యువతకు అవగాహన కల్పించారు మైనర్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు అనంతరం యువకులకు వాలీబాల్ కిట్‌ను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రేండ్లగూడలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**జన్నారం6 ఏప్రిల్ (తెలంగాణ వీణ)**

జన్నారం మండల పరిధిలోగల రేండ్లగూడ గ్రామంలో బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆదివారంబిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బిజెపి జెండాలు ఎగురవేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం బీజేపీ మయం కాబోతుందని పలువురు బిజెపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు . ప్రతి ఒక్క హిందువు బిజెపి పార్టీ వైపు మొగ్గుచూపి హిందువులకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బెడద గోపాల్,రేండ్లగూడ బూత్ అధ్యక్షులు వేయికండ్ల రవి చారి,తోట్ల కొమురయ్య, బీజేవైఎం కార్యదర్శి సందవేని పవన్,లక్ష్మణాచారి,రాజశేఖర్,నాగరాజు,మహేష్,ఎల్లమ్మ రవి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం

**కోరుట్ల తెలంగాణ వీణ**

శ్రీరామ నవమి పర్వదిన సందర్భంగా కోరుట్ల లోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల లో విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు ప్రబంధ కారిణి కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్ - రమ్య దంపతుల ఆ శ్రీరామునికి పూజా కార్యక్రమాలు జరిపారు అనంతరం వారు మాట్లాడుతూ 1973శ్రీరామనవమి రోజున సంఘ్ ప్రాంత కార్యాలయం బర్కత్ పుర లో విద్యాపీఠాన్ని స్థాపించారని అందులో భాగంగానే 1967వ సం:లో శ్రీ సరస్వతి శిశుమందిర్ నిర్మల్ ప్రాంతంలో ప్రారంభం అయ్యిందని ఆ మహాను భావుడు నాటిన మొక్క నేడు మహా వృక్షమై ఎంతో మంది ఉపాధి కల్పించినదని అదేవిధంగా వేల మంది విద్యార్థులు విద్య బుద్దులు నేర్చికొని నేడు ఉన్నత స్థానాలలో ఉన్నారని శిశు మందిరాలు అనగానే భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి,దేశభక్తి మరియు సదా ఆచారాలను పాటింప జేసే నిలయాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి చెట్పల్లి శంకర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ రాజ గంగాధర్, సభ్యులు ముదిగొండ రాజేశం, బీమనాతి రాజగంగారం, ప్రబంధ కారిణి సహ కార్యదర్శి కొత్త సందీప్, సభ్యులు అందె శివ ప్రసాద్, కొండ బత్తిని అమర్నాథ్, తాడికొండ విశాల్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ మరియు ఆచార్య బృందం పాల్గొన్నారు.

# నక్కలపల్లి గ్రామములో కన్నుల పండుగగా సీతరాములోరి కళ్యాణం

## ముఖ్య అతిథిగా పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్.

**పెద్దకొత్తపల్లి ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

పెద్దకొత్తపల్లి మండలం, నక్కలపల్లి గ్రామములో అంగరంగ వైభవంగా కోదండసీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. నక్కలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకలమానస మల్లేష్ మరియు బొల్లె చిట్టమ్మ ఈశ్వరయ్య దంపతుల ఆధ్వర్యంలో రాళ్లపల్లి కృష్ణ శర్మ గారి వేదమంత్రాలతో తలంబ్రాలు పోసి, కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. సీతారాముల కళ్యాణం నిర్వహించడం అంటే లోక కళ్యాణం నిర్వహించినట్టుగా ప్రజలు భావించాలని తెలిపారు. సీతారాముల కల్యాణానికి పెద్దకొత్తపల్లి మండలం గౌరవ మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గారు హాజరై కళ్యాణాన్ని తిలకించి, ఆంజనేయ స్వామి గుడిలో పూజ నిర్వహించారు. అలాగే సీతారాముల ఆశీర్వాదం తీసుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సీతారామ స్వాముల పాటలు పాడుతూ గ్రామ మహిళలు చిలకల భజన జయడం జరిగింది వారందరిని అభినందించడం జరిగింది. అలాగే అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులందరికి అన్నం వడ్డించారు. గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు విచ్చేసినటువంటి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ గారిని మాజీ ఉప సర్పంచ్ మేకల మల్లేష్ గారు ఘనంగా శాలువతో సన్మానించారు వారితో పాటుగా పెద్దకొత్తపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ డి బాలస్వామిలి గారిని ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొత్త రవీందర్ రెడ్డి గారు కూడా శాలవతో సన్మానించడం జరిగింది. లిమాజీ సర్పంచులు వి.సత్యం, పగడాల చిన్నయ్య గారిని బొల్లె ఈశ్వరయ్య శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గాదరి చంద్రశేఖర్ వి బాలింగాచారి బై రాములు జంగం పెద్ద నాగరాజు,జి నాగేంద్రం,గ్రామ పెద్దలు, మహిళలు, యువతీయువకులు పాల్గొని కార్యక్రమంని విజయవంతం చేశారు.



# జన్నారం మండలంలో రాములోరి కళ్యాణం లో పాల్గొన్న సుగుణక్క.

**జన్నారంఏప్రిల్ (తెలంగాణ వీణ)**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలవ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను ఆదివారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రామాలయంతో పాటు చింతగూడ,తిమ్మాపూర్ గ్రామాల్లోని ఆలయాల్లో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పాల్గొన్నారు. రామాలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా జరుగుతున్న రాములోరి కళ్యాణాన్ని సుగుణక్క తిలకించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క అందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# సింగారంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**బయ్యారం,తెలంగాణ వీణ,ఏప్రిల్ 6.**

అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవం మండలంలో గంధం పల్లి, సింగారం గ్రామాలలో ఆదివారం సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు,హిందూ బంధువులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పల్లకిపై సీతారామచంద్రస్వామి శోభాయాత్ర ,ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమం సింగారం శ్రీరామ్ యూత్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శోభాయాత్ర ,ఊరేగింపును మోహన్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు.



# పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం.

రాయవరంగ్రామంలోసన్నబియ్యం.ప్రారంభం.

,కాంగ్రెస్ మండల పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్య

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

లింగాల మండలం రాయవరం గ్రామం లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి,లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేసిన..గ్రామ మాజీ సర్పంచ్ ,మండల పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ.,దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోనే రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని.ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే వంశీకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు .గ్రామ ప్రజలు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న.ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు ,మండల రేషన్ షాప్ అధ్యక్షులు శేఖర్, కొట్టం రాజారెడ్డి, కేతావత్ శివనందన్, సుబ్బారెడ్డి, రేణచారి స్థానిక నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# పెద్దముద్దునూర్ గ్రామంలో కబడ్డీ పోటీలు

## మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు,

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

శ్రీరామనవమి సందర్భంగా పెద్దముద్దునూర్ గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది అందులో మొదటి స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో మొదటి బహుమతి ( 20,000 ) అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మరియు మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, ఉపసర్పంచ్ భగవంతు గౌడ్ శ్రీకాంత్ రావు మాల మహానాడు జిల్లా ప్రచార కార్యదర్శి సంకి కుర్మయ్య వెంకటస్వామి గౌడ్, బిచ్చల్ గౌడ్ బోయ రాముడు కోదండం పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది..

# కనుల పండువగా రాములోరి కల్యాణం

## పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

## ప్రత్యక పూజలు నిర్వహించిన మంత్రి జూపల్లి

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

రాష్ట్రంలో రెండో అపర భద్రాద్రిగా పేరుగాంచిన నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవంలో పర్యాటక, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రి జూపల్లి కృష్ణారావు.. స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. రామాయణం మనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిస్తుందని, ముఖ్యంగా కుటుంబ బాంధవ్యాల గురించి వర్ణిస్తుందని అన్నారు. మంచికి, చెడుకు మధ్య తారతమ్యాన్ని.. చెడు చేసిన వాళ్లను క్షమించగలిగే గుణాన్ని మనకు నేర్పిస్తుందిని పేర్కొన్నారు.ప్రస్తుతం సమాజంలో ఎన్నో ఆఘాయిత్యాలను చూస్తున్నామని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడానికి ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, భార్యాభర్తల మధ్య సంబంధాలు సరిగ్గా లేక పోవడం, ఇంట్లో మంచి మాటలు చెప్పే పెద్దలు లేకపోవడం, భార్యాభర్తల మధ్య అర్థం చేసుకునే స్వభావం లేకపోవడం ప్రధాన కారణాలని వివరించారు. సీతారాముల బాంధవ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందిని చెప్పుకొచ్చారు. తండ్రి మాట జవదాటని శ్రీరాముడు, అంతే కాకుండా తమ జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఒకరిని ఒకరు విడవలేని సీతారామచంద్రులు అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , ఎంపీ మల్లు రవి , తదితరులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా శ్రీసీతారాములోరి కళ్యాణం

## - ఆలయంలో పోటేత్తిన భక్తజనం

**అచ్చంపేట ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

లింగాల శ్రీ కోదండరామాలయంలో ఆదివారం శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం వైభవోపేతంగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య సాంప్రదాయంగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం రాత్రి ఎదుర్కోళ్ళు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ పూజారి భాస్కర్ దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. తలంబ్రాలు ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకోచ్చారు. మండల కేంద్రానికి చెందిన సావిత్రమ్మ, యాదగిరి దంపతులు అమ్మవారికి మంగళసూత్రాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం తీలకించడానికి వివిధ మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం కొరకు తరంగిణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు .అదేవిధంగా మండలంలోని అంబట్ పల్లి,కోమటికుంట,శాయిన్ పేట తదితర గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు రామాచార్యులు, సుదర్శనచార్యులు, సింగిల్ విండో చైర్మన్ ఆనంద్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగ రవి శంకర్, కమిటీ సభ్యులు వెంకటయ్య,రాజాలు,బాలాజీ నాయక్, నరేందర్, శ్రీనివాసులు, భక్తులు పాల్గోన్నారు.

# మహనీయుల స్ఫూర్తితో సామాజిక అణిచివేతపై పోరాడాలి

## - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య

**సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఏప్రిల్–06తెలంగాణ వీణ**

భారత కార్మిక ఉద్యమ నిర్మాత, సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు బిటి రణదీవే ముప్పై ఐద వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పూసాల పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బీటీ రణదీవే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య మాట్లాడుతూ, బీటీ రణదీవే విద్యార్థి దశ నుండే జాతీయ ఉద్యమంలో పాల్గొన్నారని, స్వాతంత్రోద్యమంలో ముఖ్యపాత్ర పోషించారని, ఆ సమయంలోనే కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి కార్మిక సంఘాలను నిర్మించారని, అనేకసార్లు జైలుకు వెళ్లారని అన్నారు, స్వాతంత్ర్య అనంతరం భారత ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి ఐక్య పోరాటాలు నిర్మించడంలో క్రియాశీలక పాత్ర పోషించారని,ఐక్యత–పోరాటం "అనే నినాదంతో ఏర్పడిన సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులుగా దేశంలో కార్మిక వర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా సమరశీల పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు. దేశంలో సామాజిక అణిచివేత,కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాలు, కార్మిక వర్గం పోరాడాలని నిర్దేశించిన నాయకుడు బిటి రణదీవే అని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా మండల, పట్టణ కేంద్రాల్లో సదస్సులు, సెమినార్లు నిర్వహిస్తామని, నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాల మూలంగా,దేశంలో ఉన్న కుల వ్యవస్థ మూలంగా కార్మికులు చీలికలు, పేలుకలుగా మారే ప్రమాదం ఉందని, శ్రామిక వర్గం చీలిపోకుండా మరింత ఐక్యపరచాలంటే సామాజిక న్యాయ సాధన



కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కుల నిర్మూలన జరిగితేనే కార్మిక రాజ్యాస్థాపన సాధ్యమవుతుందని, అందుకే వారం రోజులపాటు జరిగే క్యాంపెయిన్ లో జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, ఉపాధ్యక్షులు. వేగోళం శంకర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు,పురం హరి కిషన్ రావు, వేగోళం, అనిల్ గౌడ్, రాజేశం, సత్యం ప్రశాంత్, కుమార్, అఖిల్. జై,వినయ్, భాషా స్వామి,తదితరులు పాల్గొన్నారు..

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు

**హుజురాబాద్ 06 ఏప్రిల్ తెలంగాణ వీణ**

హుజురాబాద్: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బీజేపీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ 1980లో భారతీయ జనతా పార్టీ స్థాపించినప్పుడు రెండు ఎంపీ స్థానాలతోని మొదలుకొని ఈరోజు కేంద్రంలో బలమైన ప్రభుత్వంగా మరియు 21 రాష్ట్రాలలో అధికారంలో ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందన్నారు. ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత దేశ హితం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. 370 ఆర్టికల్ రద్దు, రామ మందిర నిర్మాణం, పౌరసత్వ సవరణ చట్టం, త్రిపుల్ తలాక్ రద్దు, ఆత్మ నిర్భర్ భారత్, దేశ రక్షణ దేశ భద్రత విషయంలో ముందుండటం, కార్మిక సంస్కరణలు, నగదు బదిలీ, ఆర్థిక సంస్కరణలు, రైతు సంక్షేమం, పేదల సంక్షేమ పథకాలు, నూతన విద్యా విధానం, సంస్కృతి సాంప్రదాయాల కళను పెంచడం, అవినీతి రహిత సమాజాన్ని తయారు చేయడం కొరకు కృషి చేయడం ఎన్నో రకాల సంస్కరణలు తీసుకొచ్చారానన్నారు.

మహనీయుల యొక్క జీవిత చరిత్రను పునికిపిచ్చుకొని పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క రు కుషి చేయాలన్నారు రామును హుజురాబాద్ ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగిశెట్టి రాజు, ఫైళ్ల వెంకటరెడ్డి, నల్ల సుమన్, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, అంకటి వాసు, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, యల్లా సంజీవరెడ్డి, పోతుల సంజీవ్, కొలిపాక వెంకటేష్, యంసాని శశిధర్, కొలిపాక శ్రీనివాస్, కొడిమ్యాల పవన్, బోరగంట ప్రవక్త మొలుగురి నాగరాజు, ఆవుల సదయ్య, గుర్రం సంతోష్, తాళ్లపల్లి హరీష్, పల్లె వీరయ్య, తేలుకుంట్ల శ్రీనివాస్, కెక్కెర రేణుక, గూడూరి రాంరెడ్డి, యాట రాజేష్ కన్నా, గరిగే శివకృష్ణ, మోలుగురి అభి ఉన్నారు.





# ఉగాది పురస్కార గ్రహీత శ్రవణ్ శాస్త్రికి ఘనంగా పౌర సత్కారం

**నెక్కొండ 06 ఏప్రిల్ తెలంగాణ వీణ**

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వేద జ్యోతిష వాస్తు పండితులు బూరుగు పల్లి శ్రవణ్ శాస్త్రికి మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు ఆధ్వర్యంలో ఘనంగా పౌర సన్మానం చేసారు. విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కార గ్రహీత, ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డ్, జ్యోతిష వాస్తు బ్రహ్మ బూరుగు పల్లి శ్రావణ్ శాస్త్రిని సన్మానించడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో వేద జ్యోతిష వాస్తు రంగాలలో ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోపాలకృష్ణమూర్తి, వేద పండితులు నిఖిల్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ కనపర్తి రమేష్, కోశాధికారి తాటిపర్తి అంజన్ రెడ్డి, వల్లెం కిషన్ రెడ్డి, బోల్ల చంద్ర మౌళి, దొంగల వేణు, బోల్ల శివకుమార్, తాటిపర్తి నాగేంద్రమ్మ, కాసు మల్లికర్జున్ రెడ్డి, మనుబోతుల రమణ రెడ్డి, సారా సాంబా శివుడు, పోతుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 27వ తారీఖున వరంగల్ లో జరిగే బి,ఆర్,ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ మహాసభ

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

ఈనెల 27వ తారీఖున వరంగల్ లో జరిగే బి,ఆర్,ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ మహాసభ నిర్వహిస్తున్న నేపథ్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాట్ల గురించి సన్నాహాలు ఏర్పాట్ల గురించి వనపర్తి జిల్లా బి,ఆర్,ఎస్ పార్టీ కార్యాలయం( తెలంగాణ భవన్ ) రాజాపేట దగ్గర రేపు ఉదయం 9:30 గంటలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు పాల్గొని ఈనెల 27వ తారీఖు నాడు వరంగల్లో జరిగే భారీ బహిరంగ సభకు సన్నాహల గురించి చర్చించేదరు, కావున రేపు 07/04/2025 సోమవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశానికి బిఆర్ఎస్ పార్టీలోని అన్ని హోదాలలో ఉన్న పార్టీ శ్రేణులు బి,ఆర్,ఎస్ పార్టీ అధ్యక్షా కార్యదర్శులు మాజీ కౌన్సిలర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, మాజీ గొర్ల కాపుర సంఘం అధ్యక్ష కార్యదర్శులు,మాజీ రైతు సంఘం అధ్యక్షులు సింగిల్ విండో అధ్యక్షులు కార్యవర్గం టిఆర్ఎస్ పార్టీమాజీ సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసిలు,

# ఇల్లంతకుంట ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా....ప్రణవ్..

- పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ప్రణవ్.
- జై శ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిన ఇల్లంతకుంట
- అన్నదాన కార్యక్రమ నిర్వాహకులను అభినందించిన ప్రణవ్.
- కళ్యాణానికి వచ్చిన భక్తులకు మంత్రి పొన్నం ఆధ్వర్యంలో ఉచిత మజ్జిక పంపిణీ.

**తెలంగాణ వీణ**

**ఇల్లంతకుంట**

అపర భద్రాద్రిగా పేరొందిన ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణ వేడుకలో పాల్గొన్నారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారిని దర్శించుకొని,కళ్యాణ మండపంలో పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.భక్తుల రామనామస్మరణల మధ్య అభిజిత్ లగ్నంలో సీతమ్మ వారి మెడలో రామయ్య తాలిబొట్టు కట్టారు.హుజురాబాద్ ప్రజలు సుఖ సంతోషాలతో,అష్టైశ్వర్యాలు చేకూరాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఇళ్ళందకుంట ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,త్వరలోనే ఆలయ కమిటీతో చర్చించి తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,నిధులు కేటాయిస్తామని తెలిపారు.



# మాజీ సర్పంచ్ శశికళ యాదవ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం.

**అమీన్పూర్ : తెలంగాణ వీణ :**

పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధి బీరంగూడలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ మరియు అమీన్పూర్ మాజీ సర్పంచ్ శశికళ యాదవ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం బీరంగూడలో అంగరంగ వైభవంగా జరిగింది, ఈ సందర్భంగా శశికళ యాదవ రెడ్డి మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి అమీన్పూర్ గ్రామానికి నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారని ఆమె అన్నారు.

అదే విధంగా ఎవరి సహాయం సహకారం లేకపోయినా 28 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొంటున్నారని ఆమె అన్నారు, ఈ కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులకి ,ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు, రాబోయే కాలంలో ఇంకా అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం జరిపిస్తామని శశికళ యాదవ్ రెడ్డి అన్నారు.

ఈ కల్యాణ కార్యక్రమం అమీన్పూర్ మాజీ కౌన్సిలర్ గోక అనిరుద్ రెడ్డి వారి సతీమణి స్వాతి రెడ్డి చేతుల మీదుగా స్వామివారి కళ్యాణం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ ధర్మకర్త గోక మహిపాల్ రెడ్డి, అమీన్పూర్

మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ ఎడ్ల రమేష్ మరియు ఎడ్ల సంధ్యా, నందారం రమేష్ గౌడ్, అమీన్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాకం మల్లేష్, బిజెపి రాష్ట్ర నాయకులు ఆదెల్లి రవీందర్, అమీన్పూర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రమేష్ యాదవ్, బీరంగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఇంద్రేశం ప్రకాష్ ముదిరాజ్ మరియు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, దండు జ్ఞానేశ్వర్ ముదిరాజ్... మరియు బీరంగూడ గ్రామస్తులు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ టిపిసిసి జనరల్ సెక్రెటరీ మరియు అమీన్పూర్ మాజీ సర్పంచ్ శశికళ యాదవ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు.





## కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం ఎమ్మెల్యే సరితా రాజేష్ రెడ్డి హాజరు

.శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు మరియు ఎం ఎల్ సి కూచుకుళ్ల దామోదర్ రెడ్డి పాల్గొన్నారు

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

నాగర్ కర్నూల్ పట్టణంలోని శ్రీ రామస్వామి దేవాలయంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన..మన ప్రియతమ నేత ఎమ్మెల్యే దంపతులు %ణతీ%. కూచుకుళ్ల సరిత రాజేష్ రెడ్డి గారు.. స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



దంపతులు..ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని కోరారు. ప్రజలు కూడా ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ అత్యవసర పరిస్థితులలో బయటకు రావాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా ఉత్సవ కమిటీ తీసుకున్న చర్యలను ఎమ్మెల్యే అభినందించారు..అనంతరం మున్నూరుకాపు సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు, మున్నూరుకాపు సోదరులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు ..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు , మాజీ కౌన్సిలర్స్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారంలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణం.

**బయ్యారం,తెలంగాణ వీణ,ఏప్రిల్ 6.**

బయ్యారం మండల కేంద్రంలో సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది.వందల మంది భక్తుల రామ నామ స్మరణతో బయ్యారం మార్మోగింది.భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. సాక్షాత్తు విష్ణు స్వరూపుడైన త్రేతా యుగ పురుషుడు రాముడి కల్యాణం సీతా మాతతో బయ్యారం వేదికగా ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కల్యాణ మహోత్సవానికి మండల నలు మూలాల నుంచి భక్తులు తరలి వచ్చారు. ఉదయం 9 గంటల నుంచి కల్యాణ క్రతువు ప్రారంభం కాగా 10 గంటల సమయానికి సీతారామ చంద్రుల ఉత్సవ విగ్రహాలను కళ్యాణ మండపానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు.వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. కల్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలిచిన తలంబ్రాలను ఆలయ కమిటీ వారు సిద్ధం చేశారు. సీతారాముల కల్యాణ సుముహూర్తమైన 12.02 నిమిషాలకు వేద పండితులు సుదర్శనాచార్యులు వేద మంత్రాల నడుమ జీలకర్ర బెల్లం అద్దారు.అనంతరం మాంగళ్యధారణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. భక్తుల రామ నామ స్మరణ నడుమ సీతారాముల కల్యాణ ఘట్టం 12.40 నిమిషాలకు వైభవంగా ముగిసింది.మండు వేసవిలో సైతం ఆ జగదభిరాముని కల్యాణాన్ని తిలకించేందుకు జనం కిక్కిరిశారు.అధికసంఖ్యలో హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

## కీళ్ళ నొప్పుల వారికి మరియుఉబ్బస రోగులకు శుభవార్త

ప్రతి నెల 16వ తేది శ్రీ కృష్ణ లాడ్జి (క్రొత్త బస్టాండ్ ప్రక్కన) వనపర్తిలో కలుసుకోండి, డాక్టర్ కే క్ ఎం ఎం అనువంశిక ఆయుర్వేదం

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**



మా వంశ పారంపర్యముచే అనుభవ చికిత్స వనమూలికలతో తయారు చేయబడిన మా ఔషధము దగ్గు, దమ్ము, ఉబ్బసము, ఆయాసం, ఆస్తమా (ఇస్నోఫీలియా), సైనోసిటస్, తుమ్ములు, ముక్కు నుండి నీరు కారటం, సర్ది, ఊపిరితిత్తులలో నీరు చేరుట, గుండెదడ, ఎలర్జీ, గొంతులో గస్స, గల్లా, పిల్లికూతలు, నిమ్ము చేరుట, కీళ్ళ నొప్పులు, చేతులు, కాళ్ళ తిమ్మిర్లు, నడుము నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, పిక్కల నొప్పులు, మోచేతుల నొప్పులు, అరచేతుల మంటలు, తొడల నొప్పులు, పాదాల నొప్పులు, కండరాల నొప్పులు, వాతం నొప్పులు స్త్రీలకు తెల్లబట్ట, ఎర్రబట్ట, చర్మ వ్యాధులు మరియు బలానికి ఆకలి లేనివారికి ఆకలిచూపుట, గ్యాస్ ట్రబుల్, సన్నగా (బక్కగా) ఉన్నవారు లావు కావడానికి, ఆకలికి బలానికి మా ఔషధము తప్పక పనిచేయును.ఈ ఔషధము మా తరతరాల నుండి ఎంతో శ్రమించి ఎన్నో శాస్త్ర గ్రంధములు చదివిన తరువాత తయారు చేయబడినది.ఎందరో పైన తెలిపిన వ్యాధులతో చిరకాలము నుండి బాధపడుతూ ఎన్నో మందులు వాడుతూ తాత్కాలికంగా మాత్రమే ఉపశాంతిని పొందుతున్నారు. కాని మా మందులు వాడినచో దీర్ఘకాలిక వ్యాధులు వారం రోజులలో పూర్తిగా నివారణ జరుగును.డాక్టరు శ్రీనివాస్ ని సంప్రదించు వేళలు :ఉ? 8 గం౹౹ నుండి సా? 6 గం? వరకు,మా స్వంత అడ్రస్,సెల్: 94407 06775,అనువంశిక ఆయుర్వేదం, నాగారం, హైదరాబాద్.మొత్తము నెల మందుల ఖరీదు రూ. 500-00లు మాత్రమే.

## మరికల్ గ్రామంలో కనుల పండువగా రాములోరి కల్యాణం. మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

మరికల్ గ్రామంలో కనుల పండువగా రాములోరి కల్యాణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ , మరియు ఈ కళ్యాణ ఉత్సవంలో దంపతులు కొల్లె ఈశ్వర్ దంపతులు, మడ్డి ఇమాన్ గౌడ్ దంపతులు, కాకం రమేష్ దంపతులు పాల్గొన్నార.ప్రత్యక పూజలు నిర్వహించిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మరికల్ గ్రామ ప్రజలు భక్తులు,మరికల్ గ్రామంలో కళ్యాణోత్సవంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అనంతరం మాజీ ఎంపీపీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. రామాయణం మనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిస్తుందని, ముఖ్యంగా కుటుంబ బాంధవ్యాల గురించి వర్ణిస్తుందని అన్నారు. మంచికి, చెడుకు మధ్య తారతమ్యాన్ని.. చెడు చేసిన వాళ్లను క్షమించగలిగే గుణాన్ని మనకు నేర్పిస్తుందిని పేర్కొన్నారు.ప్రస్తుతం సమాజంలో ఎన్నో అఘాయిత్యాలను చూస్తున్నామని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడానికి ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, భార్యాభర్తల మధ్య సంబంధాలు సరిగ్గా లేక పోవడం, ఇంట్లో మంచి మాటలు చెప్పే పెద్దలు లేకపోవడం, భార్యాభర్తల మధ్య అర్థం చేసుకునే స్వభావం లేకపోవడం ప్రధాన కారణాలని వివరించారు. సీతారాముల బాంధవ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందిని చెప్పుకొచ్చారు. తండ్రి మాట జవదాటని శ్రీరాముడు, అంతే కాకుండా తమ జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఒకరిని ఒకరు విడవలేని సీతారామచంద్రులు అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ టెంపుల్ కమిటీ సభ్యులు, మరియు గ్రామ ప్రజలు తాజా మాజీలు మరికల్ గ్రామ మాజీ వార్డ్ మెంబర్ కొల్లె ఈశ్వర్ , బీరం చంద్రారెడ్డి కావలి చిన్నకోటయ్య , దాసరి వెంకట స్వామి , పుట్ట రాములు, జనంపల్లి భద్రయ్య , బీరం బాల్ రెడ్డి మడ్డి ఇమాన్ గౌడ్ , కాకం రమేష్ , కావలి నరేష్ , కాకం అశోక్ పల్లపు వెంకటస్వామి , పల్లపు లింగస్వామి ,బొల్లె జగన్ , నక్క స్వామి ,కాకం చిన్నయ్య, గ్రామ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

**పెద్దకొత్తపల్లి,ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

ప్రముఖ పుణ్య గ్రామాలు వెన్నచర్ల, మరికల్, నక్కలపల్లి, సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతున్నది ఈ యొక్క పుణ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దకొత్తపల్లి మండలం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై సీతారాముల కళ్యాణంలో పాల్గొని స్వామివార్ల ఆశీర్వాదం తీసుకున్నారు అలాగే గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ కి మరియు మాజీ సింగిల్ విండో చైర్మన్ బాలస్వామి గారికి, మాజీ సర్పంచ్ వి సత్యం కి, మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య కి, బాలింగా చారి కి, జంగం పెదరాజు గారికి, భయ్యా రాముడు కి, నాగేంద్రం కి, శాలువాతో గ్రామ పెద్దలు ఆలయ అర్చకులు సన్మానించారు. అలాగే మాజీ ఎంపీపీ మాట్లాడుతూలి శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని వెన్నచర్ల, మరికల్, నక్కలపల్లి, గ్రామాలలో శ్రీరాముని రామ మందిరాలు శ్రీరాముని కళ్యాణోత్సవానికి ముస్తాబయ్యాయి హిందువులు ఆరాధ్యదైవంగా హిందూమతంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ పండుగ విష్ణు యొక్క ఏడవ అవతారమైన శ్రీరాముని జన్మదినోత్సవం చైత్ర, శుక్ల, నవమి రోజు జరుపుకోవడం విశేషం శ్రీరాముడు జన్మించాడని ప్రజలు ప్రగడ విశ్వాసంతో నమ్ముతారు. పురాణాల ప్రకారం శ్రీరాముడు ఆదర్శప్రాయమైన లక్ష గణాలకు ప్రసిద్ధి చెందాడని శ్రీరాముడు ధర్మం, న్యాయం , నీతితో నిబంధనతో కలిగి దైవంగా హిందూ ప్రజలు శ్రీరామనవమి రోజు ఉపవాస దీక్షలతో పాటు రామాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండుగ జరుపుకుంటారు అని మాజీ ఎంపీపీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంట తాజా మాజీలు ఆలయ అర్చకులు సీనియర్ నాయకులు యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ఏప్రిల్ 9వ తేది మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ

**బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు .అప్పల మాసయ్య యాదవ్ ,**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసంస్కర్త, సమాజ సేవకుడైన మహాత్మా జ్యోతిరావు పూలే గారి నూతన విగ్రహావిష్కరణ నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో ఏప్రిల్ 9వ తేది 2025 సంవత్సరం బుధవారం రోజు మహాత్ముని విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బిజినపల్లి మండలం లోని అన్ని గ్రామాల బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ బహుజన ప్రజలు మరియు రాజకీయ పార్టీలకు అతీతంగా బహుజన రాజకీయ పార్టీల నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ మేధావులు,పెద్దలు,ఉద్యోగులు, పత్రికా పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే గారి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు అప్పల మాసయ్య యాదవ్ కోరుకోవడం జరిగింది.

## కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం ముఖ్యఅతిథిగా సైబరాబాద్ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 06, తెలంగాణ వీణ**

కొడేరు మండల కేంద్రంతో పాటు రాజాపూర్ గ్రామంలో శ్రీ రామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో సైబరాబాద్ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి చీమర్ల వసంత హరిచంద్రారెడ్డి, చీమర్ల సరళ ప్రభాకర్ రెడ్డి, మన్నె ప్రశాంతి సాయిశ్వర్ రెడ్డి దంపతులు పాల్గొని అర్చకులు భాస్కరశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు వంగూర్ సతీష శ్రవణ్ కుమార్ రెడ్డి దంపతులు సమర్పించారు.

ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉత్సవ కమిటీ తీసుకున్న చర్యలను అభినందించారు. వంగూరు వరలక్ష్మి రఘునాథరెడ్డి దంపతులు అన్నదానం నిర్వహించారు.హైకోర్టు న్యాయవాది చెరుకుపల్లి రాధా సాయిరెడ్డి ఆలయ అభివృద్ధికి ఒక లక్ష 116 విరాళం అందజేశారు.వీరికి మన్నెవెంకట బిచ్చమ్మ వెంకటరెడ్డి,బుచ్చారెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.చీమర్ల అరుణ ప్రతాప్ రెడ్డి మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు. సంస్కృతిక కార్యక్రమాలను పంతులు గోపాల నాగేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



## తిమ్మాపూర్ శ్రీ భక్త ఆంజనేయ ఆలయ కమిటీ ఎన్నిక.

**జన్నారం6 ఏప్రిల్ (తెలంగాణ వీణ)**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోగల తిమ్మాపూర్ గ్రామంలోని శ్రీ భక్త ఆంజనేయ ఆలయ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీచైర్మెన్గా జాడి రాజన్న, వైస్ చైర్మెన్గా కనక వెంకటస్వామి, గౌరవ అధ్యక్షులుగా దాసరి లచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా సిందం గోపాల్, కోశాధికారిగా పెరుగు మల్లికార్జున్,సలహాదారులుగా కెమెరా దుర్గయ్య , పెరుగు లింగన్న, గుండారపు సత్తయ్య ల తోపాటు కార్యదర్శిగా వేముల నగేష్, ప్రచారకార్యదర్శిగా జునుగూరి తిరుపతి ల ను ఏకగ్రీవంగా ఆలయ కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఆమె దెయ్యంలా నవ్వుతుంది..!

## శ్రద్ధా కపూర్‌పై దర్శకుడి వివాదాస్పద వ్యాఖ్యలు..

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధాకపూర్‌పై నిర్మాత చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్త్రీ-2 మూవీలో శ్రద్ధ నటించిన విషయం విధితమే. ఈ మూవీలో శ్రద్ధను తీసుకోవడానికి గల కారణాలపై దర్శకుడు అమర్ కిశోర్ వెల్లడించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమర్ కౌశిక్ మాట్లాడుతూ.. 'స్త్రీ' చిత్రంలో హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలా ? అని ఆలోచిస్తుంటే.. నిర్మాత దినేశ్ విజయ్ కల్పించుకొని శ్రద్ధా కపూర్ పేరుని సూచించాడని తెలిపాడు. అయితే, ఈ సినిమాలో శ్రద్ధను తీసుకోవడానికి ఆమె నవ్వే కారణమని.. ఆమె దెయ్యంలా, మంత్రగత్తెలా నవ్వుతుందని దినేశ్ విజయ్ తనతో అన్నట్లుగా పేర్కొన్నారు. శ్రద్ధాకపూర్, దినేశ్ ఒకే విమానంలో ప్రయాణించారని.. ఆ సమయంలో జరిగిన సంభాషణ సందర్భంగా శ్రద్ధ అచ్చం దెయ్యంలా నవ్విందని దినేశ్ పేర్కొన్నారని.. దాంతోనే ఆ పాత్రకు శ్రద్ధనే పూర్తి న్యాయం చేయగలదని చెప్పారని అమర్ కౌశిక్ చెప్పాడు. దినేశ్ విజయ్ వ్యాఖ్యలపై శ్రద్ధా కపూర్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా మండిపడుతున్నారు. భారీ విజయం సాధించిన సినిమా హీరోయిన్‌ను విమర్శిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.వందలకోట్లకుపైగా వసూలు చేసిన తర్వాత కూడా 'దెయ్యం' అని పిలుస్తున్నారా? 'అది గౌరవంగా ఉందా' అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. సినిమాను విజయవంతం కావడంలో ఎంతో సహకారం అందించిందని.. దాన్ని దర్శకుడు ఎలా తగ్గించగలడని ప్రశ్నించారు. బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ హీరోయిన్‌గా తెరకెక్కిన స్త్రీ-2 హర్రర్ కామెడీ సీక్వెల్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. గతేడాది అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ చిత్రగా నిలిచింది. శ్రద్ధా కపూర్, రాజ్‌కుమార్, పంకజ్ త్రిపాఠీ నటించిన ఈ చిత్రం రూ.880కోట్ల కలెక్షన్స్ రాబట్టాయి. ఈ వ్యవహారంపై అమర్ కౌశిక్, నిర్మాత దినేశ్ కానీ ఇప్పటి వరకు స్పందించలేదు.

# హీరోయిన్‌ను చేయిపట్టి లాగిన పోకిరీలు..

## షాక్‌లో యంగ్ బ్యూటీ శ్రీలీల..

యంగ్ హీరోయిన్ శ్రీలీలకు చేదు అనుభవం ఎదురైంది. షూటింగ్‌కి వెళ్లి తిరిగి వస్తున్న వస్తున్న హీరోయిన్‌తో పలువురు అభిమానులు అనుచితంగా వ్యవహరించారు. సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. శ్రీలీల త్వరలోనే బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నది. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తున్న ఓ ప్రేమకథా చిత్రంలో శ్రీలీల నటిస్తున్నది. ఈ మూవీ షూటింగ్‌కు కోసం చిత్ర యూనిట్ డార్జిలింగ్‌కు వెళ్లింది. షూటింగ్ అనంతరం కార్తీక్ ఆర్యన్‌తో కలిసి వస్తున్న సమయంలో అభిమానులు గుమిగూడారు.కార్తీక్ ఆర్యన్ అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు వెళ్లిపోయాడు. శ్రీలీల సైతం నవ్వుతూ అతని వెనుకాలే వస్తున్న సమయంలో గుంపులోని కొందరు పోకిరీలు శ్రీలీల చేయి పట్టుకుని లాగారు. దాంతో ఒక్కసారి శ్రీలీల షాక్‌కు గురైంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది శ్రీలీలను వారి నుంచి కాపాడి సురక్షితంగా తీసుకువెళ్లారు. ఈ సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. పలువురు హీరోయిన్‌కు మద్దతుగా నిలిచారు. సెలబ్రిటీలకు వ్యక్తిగత స్వేచ్ఛ ఉంటుందని, అభిమానం హద్దుమీరొద్దని.. ఆకతాయిలను దూరం పెట్టాలని సూచిస్తున్నారు.



# అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ప్రియాంకా చోప్రా.. క్రేజీ టాక్‌పై క్లారిటీ..!

బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా లాంగ్ గ్యాప్ తర్వాత మహేశ్ బాబుతో ఎస్-ఎస్ఎంబీ 29 సినిమాలో నటిస్తూ ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై మెరిసేందుకు రెడీ అవుతుందని తెలిసిందే. ఈ మూవీ సెట్స్ పై ఉండగానే ఈ క్రేజీ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇంతకీ అదేంటో మీకు ఇప్పటికే గుర్తొచ్చే ఉంటుంది. అదేనండి ప్రియాంకా చోప్రా మరో తెలుగు హీరో సినిమాలో నటిస్తుందన్న వార్త. టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్- కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్‌లో ఓ సినిమా చేయబోతున్నాడని తెలిసిందే. పాపులర్ ప్రొడక్షన్ హౌస్ సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుంది. ఈ మూవీకి అల్లు అర్జున్ భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్టు చర్చ నడుస్తోంది.కాగా ఇందులో ప్రియాంకా చోప్రా హీరోయిన్‌గా కనిపించనుందంటూ నెట్టింట వార్తలు షికారు చేస్తున్నాయి. అట్లీ ఈ విషయమై ఇప్పటికే ప్రియాంకా చోప్రాతో చర్చలు జరుపుతున్నాడని వార్తలు వస్తుండగా.. తాజాగా దీనిపై ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది. బన్నీ నటిస్తున్న చిత్రం భారీ స్థాయిలో ఉండబోతుంది. ఈ మూవీ అప్‌డేట్ బయటకు వచ్చిన తర్వాత చాలా పేర్లు తెరపైకి వస్తున్నాయి. వీటిలో ప్రియాంకా చోప్రా పేరు ప్రముఖంగా ఉంది. ఆమె ఈ సినిమాలో భాగం కావడం లేదు. ఈ వార్తలు పూర్తిగా పుకార్లు మాత్రమేనంటూ అట్లీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన సన్నిహిత వర్గాలు ఓ ప్రకటనతో తెలిపాయి.



# టాలీవుడ్ సినిమా స్థాయి పెరిగింది.

భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాలు రూపొందుతున్నాయి. ఒకరిని మించి మరొకరు రూపొందిస్తున్నారు. అయితే వచ్చే శ్రీరామనవమికి టాలీవుడ్ నుండి రెండు బడా సినిమాలకి పోటీకి సిద్ధమవుతున్నాయి. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా వచ్చే సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా మార్చి 26న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. అలానే ప్యారడైజ్ సినిమా కూడా వచ్చే శ్రీరామనవమి 2026 మార్చ్ 26 న రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేశారు. దీంతో ఈ రెండు సినిమాల మధ్య పోటీ పీక్స్ లో ఉంటుందని ఇప్పటి నుండే చర్చలు జరుపుతున్నారు.నేచురల్ స్టార్ నాని ఈ మధ్య ఫ్యామిలీ ఆడియన్స్‌కు దూరంగా వెళ్తున్నారు. ఆయన సినిమాలలో రాను రాను వయొలెన్స్ మరీ ఎక్కువైపోతుంది. మొన్నొచ్చిన హిట్ 3 టీజర్ చూసాక.. వామ్మో అక్కడున్నది నానియేనా అని అందరికి అనుమానాలు వచ్చాయి. ప్యారడైజ్‌లోను నాని పాత్రని చూసి అందరు అవాక్కయ్యారు. నాని ఏంటి ఇంత వయొలెంట్‌గా మారాడని అందరు ముచ్చటించుకున్నారు.

# అనీల్ రావిపూడికి అలాంటి ఫోబియా ఉందా..

## చచ్చిపోతానేమోనని భయం



రాజమౌళి తర్వాత టాలీవుడ్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు అనీల్ రావిపూడి. ఇప్పటి వరకు ఆయన తీసిన సినిమాలలో ఒక్క ఫ్లాప్ లేదు. సంవత్సరాలు కాకుండా రోజులలోనే చిత్ర షూటింగ్ పూర్తి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు. అనీల్ రావిపూడి అంటే కామెడీ చిత్రాలకి కేరాఫ్ అడ్రెస్ అన్నట్టు మారింది. జనాల పల్స్‌ని పట్టిన అనీల్ నేటి సమాజంలో జరుగుతున్న పరిస్థితులు ఆధారంగా సినిమాలు తెరకెక్కించి మంచి హిట్స్ అందుకుంటున్నాడు. చివరిగా సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో పెద్ద హిట్ కొట్టాడు.ప్రస్తుతం చిరంజీవి మూవీకి సంబంధించిన పనులతో బిజీగా ఉన్నాడు. ఇటీవలే పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్ట్ మే తర్వాత సెట్స్ పైకి వెళ్లనుంది. అయితే ఇప్పుడు అనీల్ రావిపూడికి సంబంధించిన వార్త ఒకటి నెట్టింట హల్‌చల్ చేస్తుంది. అనిల్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు ఫ్లైట్ ఫోబియా ఉందని , . విమానం ఎక్కినప్పుడల్లా అది కూలిపోయి చచ్చిపోతాననే భయం తీవ్రస్థాయిలో ఉండేదని చెప్పారు. విమానం గాల్లోకి ఎగిరిన తర్వాత ఆకాశంలో ఉండే గాలి వేగానికి విమానం ఎక్కడ సముద్రంలో కూలిపోతుందో లేదంటే గాల్లోనే ఎక్కడ క్రాష్ అవుతుందో అని భయపడేవాడట. ఆ కారణంగా కొన్నిసార్లు ఫ్లైట్ ఎక్కకపోయేవాడట.తొలిసారిగా 2009లో ఫ్లైట్‌లో ఆస్ట్రేలియా వెళ్లినట్టు చెప్పిన అనీల్ ఆ తర్వాత చాలా ఏళ్లు అసలు విమానం ఎక్కలేదని చెప్పారు. ఫ్లైట్ ఫోబియాతో అనేక ఇబ్బందులు పడ్డానని కాని చివరికి తనకు తానే ఆ భయాన్ని ఓవర్‌కమ్ చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే ఆ ఫోబియాని పోగొట్టుకునేందుకు గాను ఎక్కువగా పుస్తకాలు చదవడం, అసలు విమానం కూలిపోయేందుకు ఎంత శాతం అవకాశం ఉందని గూగుల్‌లో వెతికేవాడట. అయితే కూలిపోవడంకి అవకాశం 0.9 శాతం మాత్రమే అని తెలుసుకున్నాను. టర్బులెన్స్ వల్ల విమానానికి ఏదైనా ప్రమాదం జరిగితే అది క్రాష్ కాదని తెలుసుకున్నానని, ఆ తర్వా తనకు ధైర్యం వచ్చిందని అన్నారు. భయాన్ని పోగొట్టుకునేందుకు రెగ్యులర్‌గా ఫ్లైట్‌లలో ప్రయాణించినట్లు చెప్పుకొచ్చారు. కొన్నిరోజులైతే ఉదయం ఒక విమానం, సాయంత్రం ఒక విమానంలో ట్రావెల్ చేసినట్లు తెలిపారు. అలా నెమ్మదిగా ఆ ఫోబియాని అధిగమించి ఇప్పుడు హ్యాపీగా విమానం ఎక్కుతున్నట్లు దర్శకుడు అనిల్ చెప్పారు


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written